ఏనుగు మరియు బాలుడు

అనగనగా ఒక ఊరిలో ఒక ఏనుగు ఉండేది. ఆ ఏనుగు నదిలో స్నానం చేయడానికి, ప్రతీ రోజు ఒక టేలర్ దుకాణం మీదుగా పోయేది.

ఆ దర్జీ ఎల్లపుడు ఆ ఏనుగుకు తినడానికి ఏదో ఒకటి ఇచ్చేవాడు.అలా ఆ దర్జీ, ఏనుగు మంచి మిత్రులు అయ్యారు.

ప్రతీ రోజులాగానే ఏనుగు ఆ టేలర్ దుకాణం దగ్గరికి వచ్చి, తన తొండంను దుకాణం లోపలికి పెట్టింది.కానీ ఆ దర్జీ, ఒక కస్టమర్ తో గొడవ పెట్టుకొని మనసు పాడుచేసుకొని ఉన్నాడు.

ఆ దర్జీ తినడానికి ఏమియూ ఇవ్వకుండా, అక్కడే ఉన్న సూదితో ఏనుగు తొండంపై గుచ్చాడు.ఆ ఏనుగు ఏమీ అనకుండా అక్కడ నుండి వెళ్ళిపోయింది.

ఆ ఏనుగు, నదిలోకి వెళ్లి స్నానం చేసింది. ఆ తర్వాత తన తొండంలోకి బురద నీటిని నింపుకుంది.

ఏనుగు తాను వచ్చే దారిలో, ఆ టేలర్ దుకాణం దగ్గర ఆగి, తొండంలో ఉన్న బురద నీటిని, ఆ దుకాణంలోని బట్టలపై చల్లింది. అక్కడ ఉన్న బట్టలన్ని పాడైపోయాయి. ఆ దర్జీకి చాలా నష్టం వాటిల్లింది.

ms badi.com

LIVEWORKSHEETS